TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

హైదరాబాద్, 19.07.2014:

**తెలంగాణ రిసోర్స్ సెంటర్** ఆధ్వర్యంలో శనివారం 'చంద్రం' భవన్‌లో **"""వృత్తి కులాలు–ఎఱుకల కులస్థులు–సమస్యలు–పరిష్కారాలు (నైపుణ్యత, హక్కులు, బాగోగులు)"** 131 వ చర్చా కార్యక్రమం లో శ్రీ నల్గొండ శ్రీనివాస్‌లు, జనరల్ సెక్రటరీ, రాష్ట్ర ఎరుకల ప్రజాసంఘం, ఎమ్‌వి రమణ, ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఎరుకల ప్రజాసంఘం, వెలుగు నాగార్జున, ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఎరుకల ప్రజాసంఘం, లోకిని రాజు, జనరల్ సెక్రటరీ, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం, జి. నాగేశ్వర్, ఎరుకల ఉద్యోగ నాయకులు, కె. అశోక్‌కుమార్, కవాడిగూడ డివిజన్ ప్రెసిడెంట్ బిజెపి....వక్తలుగా పాల్గొన్నారు.

ఎరుకల కమ్యూనిటీ ఈరోజు ప్రపంచీకరణ నేపథ్యంలొ వృత్తులు పూర్తిగా విధ్వంశమైనాయి. మానవ శరీరంలొ రపతి అవయవం ఎంత ముఖ్యమో గ్రామానికి అన్ని వృత్తులు అంతే ముఖ్యం. ఏ వృత్తి లేకపోయినా ప్రపంచానికి అన్నం పెట్టే రైతు కూడా వ్యవసాయంలో వికలాంగుడు కావాల్సిందే. అదేవిధంగా అందులో ఎరుకల వృత్తి చాలా ముఖ్యం. ఎందుకంటే మనిషి మనుగడకు, అవసరాలకు కావాల్సిన గంపలు, తట్టలు, తడకలు, తయారుచేసి అందించే వారు లేకపోతే వృత్తి కనుమరుగవుతుంది. చరిత్రలోకి వెళితే ఏకలవ్యుడు ఎరుకుల కులానికి చెందినవారు. అతని తండ్రి ఈరన్న ధన్యుడు బకరాజు. ఎరుకల జాతి నిషాన్ రాజుల వంశానికి చెందినవారు. భారత భూభాగంలో 3,300 సం॥ల క్రితం రాజ్యాలు ఉన్నవి. రాజ్యాలుగా పరిపాలించారు. ఆర్యుల దండయాత్రవల్ల చివరకు అల్లికలతో వృత్తి కులస్థులుగా మారినారు. కొంతకాలం ఇరత రాజ్యాలకు నమ్మిన వ్యక్తులుగా, వార్త వాహినులుగా పనిచేశారు. ప్రస్తుతం పందుల పెంపకం జీవన వైవిధ్యంగా బతుకుతుంటే పమదుల వలన మెదడువాపు వ్యాధి వస్తుందని దుష్ప్రచారం చేశారు. అనుక్షణం పందులతో సంచరించే ఎరుకలవాళ్ళకు రాని మెదడువాపు వ్యాధి మిగతావాళ్ళకు ఎట్లా వస్తుందో చెప్పాలని ఎరుకల సంఘం నాయకులుగా ఛాలెంజ్ చేశాం అని వక్తలు వ్యక్తం చేశారు. గిరిజన తెగలలో కేవలం కొన్ని తెగలకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తూ, మిగతా వాళ్ళను నిరాశపరచడం, పట్టించుకోకపోవడం సరియైనది కాదు. సబ్‌ప్లాన్‌లో కూడా మీ కాలనీలో రోడ్లు వేస్తాం, వీధులను బాగా చేస్తాం అంటారు. కానీ దళితులులాగా, బంజారులలాగా, మాకు కాలనీలు లేవు. మా పరిస్థితి ఏమిటి అని మేం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం. గిరిజనులకు 12% రిజర్వేషన్లు కల్పిస్తున్నందుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని వక్తలు తెలిపారు.

**డిమాండ్స్:**

1. కుల వృత్తులు అన్ని కోల్పోతున్నాం, మాకు ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలి.
2. పందుల పెంపకం గురించి, పందుల ఫోరమ్స్‌ను ఏర్పాటు చేయాలి. దానికి ఆర్థిక సహాయం, సబ్సిడీలు అందించాలి.
3. ప్రతి మండలానికి 20 ఎకరాలు భూమి ఇచ్చి, ఈత వనంను అభివృద్ధిపరచాలి.
4. ప్రతి ఎరుకల కుటుంబానికి మూడు ఎకరాల భూమి కేటాయించాలి.
5. ప్రత్యేక ఐటిడి ఏర్పాటు చేయాలి.
6. హైద్రాబాద్‌లో ఎరుకల భవన్ ఏర్పాటు చేయాలి.
7. ప్రత్యేక విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలి.
8. గిరిజన సంస్కృతి పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలి.
9. ట్యాంక్‌బండ్‌పై ఏకలవ్యుడి విగ్రహం ఏర్పాటు చేయాలి.

TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

10. చట్ట సభలలో ఎరుకల కమ్యూనిటీకి ప్రాతినిధ్యం కల్పించాలి.

11. బ్యాంకులలో ఋణాలు ఇచ్చి ఎరుకల తెగకు అండగా ఉండాలి.

ఈ కార్యక్రమంలో ఎరుకల నాగరాజు, నర్సింగరావు, వేలాద్రి, పిట్టల శ్రీశైలం, కైలాష్‌కాంత్, శంకరయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.

**నోట్:**

**రంజాన్ పవిత్రమాసం సందర్భంగా తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఛైర్మన్ శ్రీ ఎమ్. వేదకుమార్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ విందులో ముస్లిం సోదరులు, వక్తలు మరియు ఇతర మిత్రులు కలసి పాల్గొన్నారు.**

బోనకుర్తి సోమేశ్వర్
టిఆర్‌సి